01ATP14_01ATP14.qxd 14-12-2022 PM 10:45 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 15 డిసెంబర్ 2022 పేజీలు : 04

భవిష్యత్తు భయంతోనే ప్రతిపక్షాలు పలు కుతంత్రాలు

- అభివృద్ధి సంక్షేమమే.. వైసీపీ అజెండా
- అనంతకు కృష్ణ జలాలు మహా నేత వైఎస్ఆర్ చలవే.. !
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 14 ప్రభావార్త

వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే భవిష్యత్తు లేదన్న భయంతోనే ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని 32వ డివిజన్ లో స్థానిక కార్పోరేటర్ కమల్ భూషణ్‌తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నారు. గతంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే చంద్రబాబునాయుడు తన పాలనలో అప్పులు చేసినా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టలేక పోయారని విమర్శించారు. ఒక పక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మేలు చేసేలా సుపరిపాలనను అందిస్తుంటే వైసీపీని ఓడించాలన్న కుట్రలతో ప్రతిపక్ష పార్టీలు పొత్తుల కోసం పాకులాడుతుండటం సిగ్గు చేటు అన్నారు. మేము ఒంటరిగానే పోటీ చేస్తాం.. ప్రజలతోనే మా పొత్తు అని ధైర్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తున్నారన్నారు. అయితే తాము ఒంటరిగాపోటీ చేస్తామని చెప్పే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంపై చర్చకు తాము సిద్ధమని ప్రతిపక్షాలు అందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బడుగు బలహీన వర్గాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పెద్ద పీట వేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి దళితుల ఇళ్లలో ఎవరైనాపుట్టాలా అని కోరుకుంటారా అని వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు నేడు బడుగు బలహీన వర్గాల పట్ల కపట ప్రేమను చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. అదే విధంగా వెనుకబడిన అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు అందాయి అంటే అది మహానేత వైఎస్ఆర్ చలువ వల్ల మాత్రమే అన్నారు. అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా పథకం ద్వారా నాడు మహానేత కృష్ణజలాలను తీసుకురావడం వల్లే నేడు జిల్లాలో సస్యశ్యామలంగా కనిపిస్తోందన్నారు. రైతాంగాన్ని విస్మరించిన నాటి టీడీపీ పాలకులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా మద్దతుతో వాటన్నింటినీ ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, సాహిత్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, సాకే చంద్రశేఖర్, శ్రీనివాసులు, నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కోనా రాజారెడ్డి, సతీష్, నాగార్జునరెడ్డి, కాగజ్‌ఘర్ రిజ్వాన్, పోతులయ్య, కొర్రపాడు హుస్సేన్‌పీరా, ఎద్దుల శ్రీనివాసులు, దాసరి గోవిందు, చంద్రనాయక్, జావిద్, మహిళా నేతలు శ్రీదేవి, కృష్ణవేణి, సుజాత, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసి ఆదర్శంగా నిలిచిన రఘువీర్..

ఆంజినేయులు మృతదేహాన్ని పాడె మోసిన మాజీ మంత్రి రఘువీరా..

మడకశిర టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

కులమతాలకు అతీతంగా ఏ మాత్రం వారసత్వం లేకున్నా మానవియతతో పాడె మోసి ఒ అడుగు ముందుకు వేసి మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డా.రఘువీరారెడ్డి ఆదర్శంగా నిలిచారు. పేగు బంధం లేకపోయినా ఆయనతో ఉన్న సాన్నిహిత్యం పెంచుకున్న బంధం నైతిక విలువలకు విలువనిచ్చి వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు గంగవరం ఆంజినేయులు మృతదేహాన్ని స్వయానా రఘువీరారెడ్డి బుజస్కంధాల మీద ఖననం చేయడం కోసం వెళ్లడం విశేషం. వివరాల్లోకి వెళితే.. నియోజకవర్గ వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు వయోభారం వేరసి దీర్ఘకాలిక రోగ రుగ్మతల సమస్యతో జీవన్మరణం పోరాటంచేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు గత కొంత కాలంగా వైద్యచికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం జిల్లా కేంద్రం తుమకూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చేర్పించి చికిత్సలు చేయిస్తూ వచ్చారు. అయితే మంగళవారం మధ్యాహ్నం ఆయన ఆరోగ్య పరిస్థితి వికటించి వైద్య చికిత్సలకు శరీరం సహకరించకపోవడంతో తుది శ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో భాగంగా కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని మడకశిరకు తరలించి ప్రజల సందర్శనార్థం స్వగృహంలో అందుబాటులో ఉంచారు. బుధవారం ఖననం చేయడంలో నిమగ్నమై ఉండగా ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి వారి ఇంటి వద్దకు వచ్చి మృతదేహంకు పూలమాల వేసి కన్నీళ్ల పర్యంతంతో నివాళులు అర్పించారు. గతంలో మడకశిర ప్రాంత అభివృద్ధి విషయంలోఆయన తనతో చూపించిన చొరవను గుర్తు చేసుకుంటూ శోకసంద్రంలో మునిగిపోయారు. తదనంతరం ఆయన స్వహస్తాలతో ఆంజినేయులు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఖననంలో పాల్గొన్నారు.

ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించిన
అనంత అధికారులు..

- ఉన్నత న్యాయస్థానంలో కోర్టు ధిక్కరణ కేసు నమోదు
- యదేచ్ఛగా తరలిపోతున్న ఇసుక
- వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేయాలి
- కోట్ల సొమ్మును (ప్రకృతి సంపదను) రికవరీ చేయాలి.. టీడీపీ నేత పిజెఆర్

మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

అక్రమంగా ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. అనంతపురం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. మామిడి పెన్నానది సమీపంలో ఇసుకను వేలటన్నులు ఇతర రాష్ట్రాలకు అమ్ముతూ లక్షల కోట్ల సంపాదిస్తూ ప్రకృతి సంపదను దుర్వినియోగం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేయాలని అధికారులకు రైతులు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ స్పందించలేదని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను కూడా లెక్కచేయని అధికారులపై కోర్టు ధిక్కరణ మీద ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. పామిడి పెన్నానదిలో ఇసుక తరలించరాదని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఎటువంటి అనుమతులు లేకున్నా పట్టపగలే టిప్పర్లు, ట్రాక్టర్లతో ఇతర రాష్ట్రాలకు ఇసుకను దోపిడి చేస్తుంటే కలెక్టర్, ఆర్డిఓ మండల తహశీల్దారు సూపరింటెండెంట్ ఇంజినీర్ ఇరిగేషన్ బోర్డు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ బోర్డు, సూపరింటెండెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ అనంతపురం అధికారులు స్పందించకుండా అక్రమ ఇసుక దారులపై కేసు నమోదు చేయాలని రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా అధికారులు స్పందించలేదన్నారు. ఇసుకను దోపిడి చేసిన కోట్ల సొమ్మును రికవరీ చేయాలన్నారు. గత ఐదు రోజుల నుంచి పామిడి మండలంలో నీటి నిల్వలు, నీటి పారుదల, బావులు, ఊట కాలవలు ఉన్నప్పటికీ తప్పుడు నివేదికలు ఇస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఇసుక తోలుతుంటే అధికారులు మాత్రం ప్రత్యక్ష పరోక్షంగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వాస్తులు దోపిడికి గురవుతున్నాయని రైతులు అధికారులకు అర్జీలు పెట్టుకున్నా అధికారులు ప్రత్యక్ష పరోక్షంగా ఉన్నారన్నారు. గతంలో సిఐ అక్రమ ఇసుకను అరికడుతున్నాడని ఎస్సీకి చెందిన సిఐని ట్రాన్స్‌ఫర్ చేస్తూరెడ్ల ప్రభుత్వం కాబట్టిరెడ్డిఅని వారికి అనుకూలంగాఉన్న రెడ్డిని సిఐగా తెచ్చుకున్నారన్నారు. అందుకనే ఇసుకను వేలటన్నులలో అక్రమంగా తోలుతున్నారన్నారు. నవరత్నాలలోఇసుక దోపిడి కూడా ఒకటని ఎద్దేవా చేశారు. వోల్టా యాక్టుని చేయవలసినదిగా ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ధిక్కరించినందుకు అనంత అధికారుల మీద ఉన్నత న్యాయస్తానంలో కోర్టు ధిక్కరన మీద దాఖలు నమోదు చేశామన్నారు.

పార్టీ పంచాయతీ పెద్దిరెడ్డి తేల్చేనా..

- నేడు అసెంబ్లీ సమీక్షకు అసమ్మతి నాయకుల డుమ్మా ?

హిందూపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి వైసిపి సమీక్షా సమావేశం గురువారం స్థానిక జెవిఎస్ ప్యాలెస్‌లో నిర్వహించనుండగా ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. పార్టీ స్థానిక ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ నేతృత్వంలో జరగనున్న ఈ సమావేశాన్ని సక్సెస్ చేయాలని ఎంఎల్‌సి వర్గీయులు తీవ్రంగా కృషిచేస్తుండగా మరోవైపు ఎలాగైనా విఫలం చేసి తమ సత్తా చూపాలని అసమ్మతి నాయకులు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలో ఇంత తీవ్రంగా వున్న వర్గ విభేదాలకు స్థానిక నాయకులు ఎంత కారణమో అధిష్టానం పెద్దలు కూడా అంతే కారణమని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లుగా గ్రూపు నాయకుల మధ్య భగ్గుమంటున్న విభేదాలు పరిష్కరించేందుకు వారిని కూర్చోబెట్టి సఖ్యత చేయాల్సి వుండగా హిందూపురం అసెంబ్లీ స్థానం గెలుపోటములపై ఆసక్తిలేనట్లుగా పార్టీ పెద్దలు వ్యవహరిస్తున్నారు. ఇక్బాల్‌కు బద్ధ విరోధిగా పార్టీలో ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ వ్యవహరిస్తున్నారు. నేటి సమీక్షకు ఆయన హాజరవుతారా అన్న అంశంపై ఆయన కార్యకర్తల్లో సందేహం వ్యక్తమవుతోంది. మరో ముఖ్యనేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డిని కొన్ని రోజుల క్రితం ఇక్బాల్ కలిసి చర్చించి ఇకపై కలిసి పనిచేద్దామని కోరిన విషయం తెలిసిందే. ఆయన కూడా కొంత సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలా వుండగా మున్సిపల్‌వైర్‌పర్సన్, ఇద్దరు వైస్‌చైర్మన్లు, పలువురు కౌన్సిలర్లు ఎంఎల్‌సికి మద్దతు వుండగా పది మందికిపైగా ఆ పార్టీ కౌన్సిలర్లు అసమ్మతితో వున్నారు. వీరంతా నేటి సమావేశానికి డుమ్మా కొట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా ఎంపిపిలు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, నాయకులు, సర్పంచులు, కార్యకర్తల్లో కుమ్ములాటల వల్ల సమీక్షకు వారు గైర్హాజరవుతారా లేక మీటింగ్‌కు వచ్చి తమ అసమ్మతిని బాహాటంగా బయట పెడతారా అన్నది ఆసక్తికరంగా మారింది. సమీక్షకు ముందు స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌కు మంత్రి వస్తారని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వచ్చి మాట్లాడాలని దివంగత పార్టీ నేత చౌళూరు రామకృష్ణారెడ్డి సోదరి మధుమతిరెడ్డి పేరుతో బుధవారం సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. అలాంటిది ఏమిలేదని మంత్రి నేరుగా అసెంబ్లీ సమీక్షకు మాత్రమే హాజరవుతారని ఎంఎల్‌సి పేరుతో కౌంటర్లు వచ్చాయి. నేటి సమావేశం సాఫీగా సాగుతుందా లేక కుమ్ములాటలకు వేదికగా మారుతుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత రేకెత్తిస్తోంది.

విలువలతో కూడిన బోధన
అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే
- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సత్యసాయి చిత్రపటం వద్ద అంజలిఘటిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న దృశ్యం , ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:

విద్యార్థులకు విలువలతో కూడిన బోధనను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యాబోధనలో విలువల అనుసంధానంపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిన తరుణంలో మొట్టమొదటి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం తన పూర్వజన్మసుకృతమన్నారు. ఇక్కడ సమావేశమైన వారందరూ దైవీకనివాసంలో ఉండేటట్లు సమానంగా ఆశీర్వాది ంచబడ్డారని, ప్రతి సంవత్సరం స్వామివారి విద్యాలయాల్లో ప్రవేశించేందుకు విద్యార్థులకు గట్టి పోటీ ఉంటుందన్నారు. తమ బిడ్డను స్వామి వారి విద్యాస ంస్థల్లో చేర్పించాలని ప్రతి తల్లిదండ్రులు కలకంటుంటారని, ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాల స్వామివారి విద్యాసంస్థగా రూపాంతరం చెందుతుందన్నారు. ప్రశాంతి నిలయం ప్రపంచలోనే అత్యంత లౌకిక ప్రదేశమని, స్వామి వారి మానవ విలువల కార్యక్రమం ద్వారా ప్రణాళిక చేయబడిన పాఠ్యాంశాల్లో ఈ అందమైన దేశంలో ఉన్న గొప్పభరతభూమి అని, సంస్కృతి, సాంప్రదాయాల్లో, విశ్వాసాల ఐక్యత గురించి చాలా వివరాలు ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు ధార్మిక విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ, ఆదర్శంగా నిలవాలని, ఉజ్వల భవిష్యత్తుకు ఇది మొదటి మెట్టుగా అభివర్ణించారు. డిగ్రీలు పొందడం ద్వారా ఎవరైనా అక్షరాశ్యులు కాగలరని, అయితే విద్యావ్యవస్థకు విలువలు తీసుకువచ్చినప్పుడే విద్యావంతులుగా పిలువబడతారన్నారు. శ్రీసత్యసాయి బాబా లోగో అన్ని కులమతాలకు గొప్పనిదర్శనమని, గురువు చీకట్లను పారద్రోలి విద్యార్థులకు జ్ఞానదీపం వెలిగించి సమాజంలో పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలన్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కృషి వల్ల జిల్లా ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వంఆదేశాల మేరకు మంచిసంకల్పంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం రోజు ఒక గంట ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాబోధనలో విలువల అనుసంధానం అమలుపై విద్యార్థులకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ మాట్లాడుతూ, పిల్లల్లో పరివర్తన తీసుకురావడానికి స్వామి ఆరుదశాబ్దాల క్రితమే బాలవికాస్‌ను ప్రారంభించారని, పిల్లల భవిష్యత్తుకు విలువలు ఎంత ముఖ్యమో స్వామివారికి తెలుసని, ఈ రోజు ప్రభుత్వానికి ప్రచారం జరగడం శుభపరిణామం అన్నారు. ప్రతి మతం అంతిమంగా మంచిని బోధిస్తుందని, ప్రేమమార్గాన్ని చేరుకోమని కోరుతుందన్నారు. శ్రీసత్యసాయి బాబా ఏ ప్రత్యేక మతానికి చెందినవారు కాదని, వివిధ విశ్వాసాల నుండి వచ్చిన గురువులు సార్వత్రికమైన సాయి తత్వాన్ని నెమ్మదిగా అర్థం చేసుకుంటారని, సాయి యొక్క అసమానమైన బోధనలను అర్థం చేసుకోవాలన్నారు. ఈ జిల్లాకు చెందిన ప్రతి ఒక్కరూ తాము శ్రీసత్యసాయి జిల్లాకు చెందినవారమని చెప్పుకోవడానికి గర్వపడుతారన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ వృత్తిని భగవంతుడి అరుదైన బహుమతిగా భావించాలని, దేశాన్ని ప్రగతిశీల దేశంగా తీర్చిదిద్దగలిగేది ఉపాధ్యాయుడే అన్నారు. ఒక సారి విద్యావ్యవస్థలో విలువలు ఇమిడిపోతే వెనక్కి తగ్గే అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సహకారం అందించడంతో పాటు ఉపాధ్యాయ వర్గాన్ని ఒక త్రాటిపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అనంతరం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాబోధనలు, విలువల అనుసంధానంపై ముద్రించిన వివిధ కరదీపికలను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ మూర్తి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శశిపాల్, శకుంతల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఇన్‌చార్జ్‌ల పాలన...!

అనంతపురం జిల్లాతో పాటు శ్రీ సత్యసాయి జిల్లాలోనూ అదే పరిస్థితి
ఆ ఇన్‌చార్జ్ డీఈవో వద్దని చెబుతున్న జిల్లా కలెక్టర్
స్పందించని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు

అనంతపురం, జిల్లా సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయాలు

అనంతపురం న్యూటౌన్, కొత్త చెరువు డిసెంబర్ 14 ప్రభాతవార్త

రెవెన్యూశాఖ తర్వాత అది పెద్ద శాఖ అయిన విద్యాశాఖలో ఇన్‌ఛార్జ్‌ల పాలన కొనసాగుతుంది. ఒక జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో ఆర్జేడీ, మరొక జిల్లాలో పనిచేస్తున్న ఇన్‌ఛార్జ్ డీఈవో స్థానంలో రెగ్యులర్ డీఈవోను నియామించాలని సాక్షాత్తూ జిల్లా కలెక్టరు రెండు సార్లు కోరినప్పటికీ ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న కె.శామ్యూల్‌ను ఈ ఎడాది నవంబర్ 3న రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఆ మరుసటి రోజు ఇన్‌ఛార్జ్ డీఈవో బాధ్యతలను ఆర్జేడీ యం.వెంకట క్రిష్ణారెడ్డికి అప్పగిస్తూ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇన్‌చార్జ్ డీఈవోగా బాధ్యతలు స్వీకరించి దాదాపు ఒకటున్నర నెల అవుతుంది. ఆయన గతంలో ఇతర జిల్లాల్లో రెగ్యులర్ డీఈవోగా పనిచేసిన అనుభవం వుంది. ఆ అనుభవంతోనే ఆయన ఇన్‌చార్జ్ డీఈవో విధులను విజయవంతంగా నిర్వర్తిస్తూ ఎలాంటి పొరపాట్లు, గొడవలకు తావులేకుండా మంచి అడ్మినిస్ట్రేషన్‌ని నిర్వర్తిస్తున్నారు. ఇక శ్రీ సత్యసాయి జిల్లా విషయానికి వస్తే అక్కడ డీఈవోగా పనిచేస్తున్న నాగేశ్వరరావు దాదాపు ఐదు నెలల క్రితం స్వచ్ఛంధ పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకున్నారు. అప్పుడు ఇన్‌చార్జ్ డీఈవో బాధ్యతలను ధర్మవరం డీవైఈవో మీనాక్షికి అప్పగించారు. ఆమెకు అడ్మినిస్ట్రేషన్ రాదని, ఆమె స్థానంలో రెగ్యులర్ డీఈవోను నియామించాలని సాక్షాత్తూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, కమీషనర్‌ని వీసీలో రెండు సార్లు కోరడం జరిగింది. ఉన్నతాధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ నేటికి రెగ్యులర్ డీఈవోను నియామించకపోవడం గమనార్హం. అంతే కాకుండా ఆమె డీఈవో కార్యాలయంలోని ఓ ఏడీని, ఒక సూపరింటెండెంట్‌ని, పలువురు సిబ్బందిని, పలువురు ఎంఈవోలను, హెచ్ఎంలను, టీచర్లను, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులను కూడా దురుసుగా ప్రవర్తించినట్లు పలువురు విద్యాశాఖ ఉద్యోగులు, ఎంఈవోలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఈమె తీరుపై పలువురు టీచర్లు, పలు ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టర్‌కి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అంతే కాకుండా ధర్మవరం డీవైఈవో రెగ్యులర్ సిసిగా పనిచేస్తున్న చిత్ర లింగప్ప ఉన్నప్పటికీ అతనికి పని రాదని ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ని ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, అనధికారికంగా సిసి పనులు చేయించుకుంటుండటం గమనార్హం. దీనిని ఆసరాగా చేసుకుని ఆ అనధికారి సిసి పాఠశాలకు వెళ్ళకుండా ఎప్పుడూ డీవైఈవో-ఇన్‌చార్జ్ డీఈవో వెంట తిరుగుతూ...గెజిటెడ్ ఆఫీసర్లను, సాటి ఉద్యోగులను దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా డీఈవో కార్యాలయంలోని పలువురు ఉద్యోగులు, పలువురు ఎంఈవోలు, హైస్కూల్ హెచ్ఎంలు ఆరోపిస్తున్నారు. కేవలం ఆ ఇన్‌ఛార్జ్ డీఈవో ప్రోత్సాహంతోనే ఆ అనధికారి సిసి ఆ విధంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఆ జిల్లాలో రెగ్యులర్ డీఈవో లేకపోవడంతోనే ఇలాంటివి జరుగుతున్నాయని, కనీసం ఇప్పటికైనా రెగ్యులర్ డీఈవోని నియామించాలని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖలోని పలువురు ఉద్యోగులు, పలు ఉపాధ్యాయ సంఘాలు, ఎంఈవోలు, హెచ్ఎంలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ నేతలు


నారా లోకేష్‌తో టిడిపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : హైదరాబాద్ కేంద్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నివాసంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుని కళ్యాణదుర్గానికి చెందిన దురదకుంట గ్రామ సర్పంచు అరుణ సురేష్‌కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

200 రోజులు పూర్తి చేసుకుని దిగ్విజయంగా ముందుకు దూసపుకెళ్తున్న అన్నా క్యాంటీన్

ప్రజలకు భోజనం వడ్డిస్తున్న టీడీపీ

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : పట్టణంలోని ఆసుపత్రి దగ్గర వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే పేద ప్రజలకు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా ఆకలి తీరుస్తున్న మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నం హణుమంతరాయ చౌదరి, వారి కుమారుడు ఉన్నం మారుతి చౌదరి ఆధ్వర్యంలో నేటికీ 200 రోజులు పూర్తయిన సందర్భంగా కార్యకర్తలు అభినందనలతో ఏర్పాటు చేసిన కేక్‌ని కట్ చేసి ప్రజలకు స్వయంగా అన్నదానం చేపట్టారు. అనంతరం కుందుర్పి మండలం యువకులు రమేష్, రఘు, వైకాపాను వీడి తెలుగు దేశం పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే ఉన్నం కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షులుగా టైగర్ వన్నూరుస్వామి మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

టైగర్ వన్నూరుస్వామి

శెట్టూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (కీర్తిశేషులు కె.ఎస్.బాబువర్గం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్‌మాదిగ ఈ నెల 12న విజయవాడలో రైల్వే స్టేషన్ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సదస్సులో నూతన కమిటీలు ఏర్పాటు సందర్భంగా అనంతపురం జిల్లా, సత్యసాయి పుట్టపర్తి జిల్లా ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షులుగా టైగర్‌వన్నూరుస్వామి మాదిగని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లా అధికార ప్రతినిధి హెచ్.అక్కులప్ప మాదిగ, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఉరవకొండ రాజు మాదిగ, సత్యసాయి పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు గంగాద్రి మాదిగ, అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి ఉదయ్‌కుమార్ మాదిగ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఇదేం ఖర్మరా మన రాష్ట్రంకు

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బ్రహ్మణ ముద్రం డిశంబర్ 14 ప్రభాతవార్త, : ఇదే ఖర్మరా మన రాష్ట్రంకు అన్న కార్యక్రమంను తెదేపా అధ్యక్షుడు విన్నత స్థాయిలో ప్రచారం చేయాలన్న ఉద్దేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముప్పలకుంట,పిల్లలపల్లి గ్రామంలో తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు గ్రామాలలో పర్యటించి ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమంను ప్రజలకు వివరించి వైసీపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి శూన్యం ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారని ప్రజలకు వివరించారు మనతోనే పన్నుల రూపంలో వసూలు చేసి మనకే సంక్షేమఫలాలు అందించి ప్రజలను ఉద్ధరిస్తున్నట్టు చెప్తున్న ప్రభుత్వంకు భుద్ధి చెప్పాలని అన్నారు 9261292612 నెంబర్‌కు మిస్డ్‌కాల్ చేసి ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేసి తెదేపాకు పద్దతు తెలపాలని వివరించారు

అభివృద్ధి ప్రణాళికను తయారు చేద్దాం

మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న

బెలుగుప్ప, డిసెంబర్ 14 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండవ రోజు కూడా సర్పంచులకు, ఎంపిటిసిలకు శిక్షణ తరగతుల్లో 2023, 24కు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తామని ఎంపిపి పెద్దన్న సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీర్పు పంచాయితీ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ సచివాలయంలో ఒక అభివృద్ధి చేస్తూ ప్రణాళికలు ఏ విధంగా ఉపయోగించుకోవాలని, అందరికీ తెలుపుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగంలో పొందు పర్చిన 11వ ఆర్టికల్‌లో 25 అంశాలను గురించి తెలిపారు. ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. నాడునేడు కింద స్కూళ్లు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, పింఛన్ విషయంలో కూడా లక్షల కొద్ది పింఛన్లు అందిస్తున్నారని మండలానికి 4.68కోట్లు జల్‌జీవన్‌మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి ట్యాప్‌లు అందిస్తారని తెలిపారు. గ్రామంలో సర్పంచులు,ఎంపిటిసిలు, గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు కలిసి ఒక ప్రణాళిక తయారు చేస్తే ఆ గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి పుష్పావతి, సర్పంచులు రామిరెడ్డి, ఎరిస్వామి, మారుతిరెడ్డి, ఊతప్ప, ఎంపిటిసిలు ఈశ్వర్, వీరబొమ్మన్న, ప్రసాద్, ఎంపిడిఓ యాదవేంద్ర, వ్యవసాయ అధికారి పృత్యుసాగర్, ఎంఇఓ మల్లారెడ్డి, ఎపిఎం రామ్మోహన, ఏపిఓ కృష్ణమూర్తి, సర్పంచులు రమనేపల్లి రమేష్, సాలిబాయి, గ్రామ సచివాలయంలో పనిచేస్తే ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

104 సేవలను సద్వినియోగం చేసుకోండి- డా.గీతాభార్గవి

వైద్య సేవలు అందిస్తున్న డా.గీతా భార్గవి

బొమ్మనహాళ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఏలంగి, కొనగనహల్లి గ్రామాల్లో బుధవారం 104 ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలు డా.గీతాభార్గవి ఆధ్వర్యంలోనిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో గర్భవతులు, బాలింతలు బిపి, షుగర్, ఆస్తమా వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగామందులు అందజేసినట్లు తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవాలని శ్రమ అవసరం అని మగవారు గుట్కా, బీడి, సిగరేట్టు తాగడం వల్ల పక్షపాతం, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల వాటికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామల్లో 104 వాహనం వచ్చినప్పుడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు హెల్త్ సూపర్‌వైజర్ ఉమాదేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఎంఎన్‌హెచ్‌పి ఉపేంద్రనాయక్, ఆశావర్కర్ నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న దృశ్యం

కుందుర్పి, డిసెంబర్, 14, ప్రభాతవార్త: మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు పాఠశాల హెచ్‌యం బి నాగరాజు అధ్వర్యంలో మండల సాథయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది వైజ్ఞానిక ప్రదర్శనను యంపిడిఓ యల్ నారాయణస్వామి స్థానిక ఎస్ఐ పి క్రిష్ణమూర్తి గ్రామసర్పంచ్ మారుతేశ్వరిరామూర్తి మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి శుభసాంకేతం యివ్వడం జరిగింది అనంతరం సైన్స్ ఫెయిర్ ఉద్దేశ్యం జిల్లా స్థాయికి ఏవి ధంగా 5 ప్రాజెక్టులను ఎంపిక చెయ్యడం జరుగుతుందో అనే విధానల పై ఉపాధ్యాయుడు పురుషోత్తం వివరించడం జరిగింది సభాఅధ్యక్షత వహించిన పా రశాల హెచ్‌యం బి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి చక్కని అవకాశం అని భవిష్యత్తులో సాంకేతిక విధ్యావిదానానికి ముందడగు వేసిన వాళ్ళం అవుతామని పేర్కొన్నారు గణితంలో ఒక అంతర్భాగంగా అభివర్ణించారు మండల పరిదిలోని 13 ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు తమతమ విద్యార్థులు దాదాపు 50 మంది పాల్గొన్నారని పేర్కొన్నారు ఇందులో సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ ఈ కోప్రెండ్లీ మెటీరియల్స్ ఎన్‌విరాన్ మెంటల్ క్లయిమేట్ చేంజ్ మా త్యమెటికల్ మోడలింగ్ వైజ్ఞానిక ప్రదర్శనలో అకట్టుకున్నవి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం జరిగింది జిల్లా సాథయికి ఎంపికయిన 5 ప్రాజెక్టులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మలయనూర్ ఎనుములదొడ్డి కుందుర్పి 2 కెజిబివి 1 ఈప్రాజెక్టుల విద్యారు థలకు హెచ్‌యం బి నాగరాజు చేతులమీదు బహుమతులు ప్రధానం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి శ్రీలక్ష్మిఅజ్‌బాబు యంపిటిసి గంగమ్మహనుమంతరాయుడు సైన్స్ ఉపాధ్యాయులు భ్రమరాంబ పురుషోత్తం తిరుపాల్ శకుంతల హనుమంతప్ప తల్లితండ్రుల కమిటి చైర్మన్ జి లక్ష్మణమూర్తి పాఠశాల ఉపాధ్యాయులు ప్రజాప్రతినితులు పాల్గొన్నారు

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ఎమ్మెల్యే బాలకృష్ణ ధ్యేయం

వైద్యపరీక్షలకు హాజరైన వారు

చిలమత్తూరు, డిసెంబర్ 14 ప్రభాత వార్త : గ్రామీణ ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్యేయమని మండల టిడిపి కన్వీనర్ రంగారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పా టు చేశారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న సంకల్పంతో నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజల సమస్యలను ఎప్పటిప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో దాదాపు వంద మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు నందీష్, గంగాధర్, ముద్దన్న, శివప్ప, రాము, శ్రీనివాసరెడ్డి, మల్లి, జయచంద్ర, నరేంద్ర, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, తెలుగుయువత, టిఎన్‌ఎస్‌ఎఫ్, ఐటిడిపి, రైతుసంఘం, వాణిజ్య విభాగం నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ డీలర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నష్టపరిహారం మంజూరు చేయాలని సబ్‌కలెక్టర్‌కు వినతి

చిలమత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని దేమకేతేపల్లి గ్రామ పొలంలో శ్రీచౌడేశ్వరిదేవి ఆలయానికి సంబంధించి సర్వేనెంబర్ 222-13-బిలోని 0.09 సెంట్ల భూమి నేషనల్ హైవే వారు స్వాధీనం చేసుకున్నారని ఆలయ సెక్రటరీ వెంకటేష్ తెలిపారు. సదరు భూమికి నష్టపరిహారం లక్ష 5 వేల రూపాయలు ఇంత వరకు బ్యాంకు ఖాతాలో కి కాలేదన్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. కావునా వెంటనే సదరు భూమికి సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆయన సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.

ఆశావర్కర్ల నియామకం

చిలమత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలో నాలుగు పంచాయతీల్లో ఖాళీగా వున్న ఆశావర్కర్ల నియామకం బుధవారం చేపట్టారు. ఆయాపంచాయతీల సర్పంచుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత పత్రాలుపరిశీలించి నియామకంచేపట్టారు. ఇందులోభాగంగా చిలమత్తూరు-1 కు సంబంధించి పవిత్ర, కొడికొండకు సంబంధించి సుగుణ, చాగలేరుకు సంబంధించి గాయత్రిని నియమించినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మర సలపల్లి పంచాయతీ సర్పంచు గైర్హాజరు కారణంగా మరసలపల్లి నియా మకం వాయిదా పడిందన్నారు. తదుపరి ఉత్తర్వులు అందించిన తరువాత నియామకం చేపట్టడం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

ఉపాధిహామీ పనులపై గ్రామసభ

లేపాక్షి, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని కంచిసముద్రం పంచాయతీ కేంద్రంలో ఉపాధి హామి పథకంలో పనులు గుర్తింపు కార్యక్రమంలో 2023-24 సంవత్సరంలో పంచాయతీ పరిధిలో కల్పించాల్సిన పనులకు ప్రణాళికలు కల్పించడం కోసం గ్రామసభ నిర్వహించి కూలీలు, గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారంఫండ్లు, స్మశానవాటికలకు రోడ్లు, చెక్‌డ్యాంల్లో పూడికతీత, చెరువు కట్టపై కంపచెట్ల తొలగింపు, రైతు పొలాల్లో గట్టు ఏర్పాటు చేయాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ రషీద్, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, విఆర్ఓ గంగరత్నమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వన్నూరుస్వామి ఉరుసు మహోత్సవం

భక్తుల మధ్య ఊరేగింపుగా వస్తున్న గుర్రపు సవారి సంషేర్

బొమ్మనహాళ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండలపరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో వెలిసిన వన్నూరుస్వామి ఉరుసు మహోత్సవం గత నాలుగు రోజుల నుంచి నిర్వహించి నర ప్రత్యేక పాతేహాలు, చదివింపులు ఆఖరి రోజు సంషేర్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని మంగళవారం ప్రత్యేక ప్రార్థనలతో చెక్కెర చదివింపులు, తూకాలు అనంతరం మంగళవారం అర్థరాత్రి గడిచిన తర్వాత రెండు గంటల కు సంషేర్ గుర్రపుస్వారీ వన్నల్లి గ్రామంలో మేళతాళాలు, బాణా బంజంత్రీల తో ప్రారంభమై ఊరేగింపుగా ముజావర్లు, గాణ ఆలపనతో బుధవారం ఉదయం 7గంటలకు దర్గాకుచేరినట్లు దర్గాముతవల్లిలు కమల్‌బాషా, రహమతుల్లాలుతెలిపారు. ఊరేగింపులో భక్తులకోరికలు నెరవేర్చాలని, తడిబట్టలతో స్వామివారికి సాష్టాంగం పడి వరాలు కోరారు. కోరిక తీరిన వారిని మాత్రమే గుర్రపుస్వారీ దాటుతుందని కోరికలుతీరకపోతే గుర్రంతాకకుండా వెళ్లిపోతుం దని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా వందలాది మంది స్వామి కరుణకై వేచి ఉన్నారని వారు తెలిపారు. అనంతరం దర్గా నుంచి షంషేర్ ముగింపు పాతేహా, చదివింపులు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఉరుసులో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు బొమ్మనహాళ్ ఎస్ఐ తెలిపారు.

బోయ బొమ్మయ్యకు నివాళులు అర్పించిన ఉమామహేశ్వరనాయుడు

నివాళులు అర్పిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : శెట్టూరు మండలం, కైరేవు గ్రామ తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజినేయులు చిన్ననాన్న బోయ బొమయ్య ఇవాళ ఉదయం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి చంద్రన్న స్ఫూర్తితో కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఉమా మహశ్వరనాయుడు ఆర్థిక సాయం అందించారు. తెలుగు దేశం పార్టీ అన్ని విధాలా ఎల్లప్పుడూ అండగాఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి టిఆర్.తిప్పేస్వామి, ఆదిశేషు, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, పార్లమెంట్ కార్యదర్శి క్లస్టర్-5 ఇన్‌చార్జ్ తలారి సత్తి, క్లస్టర్-7 ఇన్‌చార్జ్ ఇమ్రాన్ ఖాన్, మున్సిపాలిటీ ఐటిడిపి కోఆర్డినేటర్ అనిల్, విరుపాక్షి, మనోహర్, సిద్దముని, గోవిందప్ప, ఓబులేసు, బాధన్న, రాజశేఖర్, ఈరన్న, ఓబులేసు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండల నూతన కమిటీ ఏర్పాటు

నూతన కమిటీ ఏర్పాటుకు సమీక్ష నిర్వహిస్తున్న విస్తారక్ ముప్పూరి దేవరాజ్

కళ్యాణదుర్గం- ప్రభాత వార్త : భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు బుధవారం స్థానిక నియోజకవర్గ ఇన్‌చార్జ్,విస్తారక్ ముప్పూరి దేవరాజ్ అధ్వర్యంలో మండల నూతన కమిటీ ఏర్పాటు కోసం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విస్తారక్ దేవరాజ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలను సమీపిస్తున్న నేపథ్యంలో చురుకుగా పనిచేసే నాయకులు తయారు కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల అభిప్రయాల మేరకు కళ్యాణదు ర్గం మండల నూతన అధ్యక్షులుగా సుధాకర్, ఉపాధ్యక్షులుగా గాజుల లక్ష్మినారాయణ,ఏ.లక్ష్మినారాయణ, నాగరాజు, తిప్పేస్వామి, నాగన్న, తిమ్మరాయుడు, ప్రధాన కార్యదర్శులుగా చంద్రశేఖర్‌యాదవ్, శ్రీనివాసనాయక్, కార్యదర్శులుగా సిద్దయ్య, రాజేష్, గణేష్, తిమ్మరాజు చిన్నతిమ్మప్ప,సుబ్బరాయుడు, కోశాధికారిగా హనుమంతుతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నికల కోసం బిజెపి విజయపథాన నడిపించేలా పనిచేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరల పెరుగుదలతో చిద్రమైన పేదల బతుకులు

పులికల్లు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో అసమ ర్థ పాలన సాగుతోందని, విపరీతంగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల కారణంగా పేదల బతుకులు చిద్రమైయ్యాయని, చేసేందుకు పని దొరకక, జీవించేందుకు సరైన ఉపాధి లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని, వ్యవసాయంలో పంటలు పండక, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక నిత్య కరువుతో అల్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరిలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పులికల్లు గ్రామంలో మండలకన్వీనర్ గోళ్ల వెంకటేశులు అధ్యక్షతన నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై అరా తీస్తూ, ప్రజలను తెలుగుదేశం పార్టీ వైపు అకట్టుకునేలా సంభాషించారు. ఈ సందర్భంగా పెరుగుతున్న ధరలు, పన్నులతో పాటు అమలుకాని మద్యనిషేధం, అందని నవరత్నాల పథకాలు, ఏ గ్రామంలోనూ జరగని అభివృద్ధి, తాగునీటి సమస్యలు, రహదారులు లేని పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ పార్టీ ఇచ్చిన ప్రశ్నల కరపత్రాలలో ప్రజాభిప్రాయాలను సేకరించారు. రానున్న రోజుల్లో ప్రజల భవిత బాధ్యత తీసుకునే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోక పోతే బావితరాల భవిష్యత్తు అంధకారం అవుతుందని, రాష్ట్రప్రగతి మరో వందేళ్లు వెనక్కు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున,పాపంపల్లి రామాంజనేయులు, అర్‌జి శివశంకర్, పార్లమెంటు ఉపాధ్యక్షులు వైపి రమేష్; డికె రామాంజనేయులు, వాలీ ్మకి ప్రియాంక, పట్టణ కన్వీనర్ శర్మస్‌వలి తదితరులు పాల్గొన్నారు.,

గుంతలమమైన రోడ్డు.. బోల్తా పడ్డ వరి ధాన్యం లారీ

- ఏళ్లు గడిచినా రోడ్డు దుస్థితి పట్టించుకోని అధికారులు

బోల్తా పడ్డ వరిధాన్యం లారీ

కణేకల్లు, డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండల కేంద్ర మైన కనేకల్లు ప్రాంతంలోని రాంనగర్ ప్రాంతం హెచ్ఎల్‌సి బ్రిడ్జి వద్ద వరిధాన్యం లోడ్ లారీ బోల్తాపడింది. ఈ ప్రాంతంలో రోడ్డు గుంతల మయంతోపాటు ఇరుకుగా ఉండడంతో వాహనాలు, ప్రజలు వెళ్లేలేని దుస్థితి నెలకొంది. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.పాలకులు, అధికారులు వాహనాదారులు పడుతున్న అష్ట కష్టాలను చూస్తున్నారే తప్పా రోడ్డు వేయించాలన్న ధ్యాసే లేకుండా పాలన, విధులు కొనసాగిస్తున్నారని ప్రజలు, వాహనదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. కనేకల్లు నుంచి ఉరవకొండకు వెళ్లాలంటే హెచ్ఎల్‌సి వంతెనపైన ఆర్టీసీ బస్సులు వెళ్లడం లేదు. గుంతల మయమైన రాంనగర్ ప్రాంతంలోని రోడ్లు అను నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే పైపులైన్ లీక్ కావడంతో నీరు వృథాగా రోడ్లపై ప్రవహించి రోడ్లు అన్ని పాడైనా శ్రీరామంరెడ్డి తాగునీటి పథకం అధికారులు, ఆర్‌అండ్‌బి అదికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని వాహనదారులు,ప్రజలు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలను, వాహనాదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు వేయించాలని కోరారు.

అంభేద్కర్ విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన విశ్రాంత అగ్రికల్చర్ డిడి కృష్ణమూర్తి

అంభేద్కర్ విగ్రహ ఏర్పాట్లను పరిశీలిస్లున్న వ్యవసాయశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తి

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంభేద్కర్ విగ్రహ ఏర్పాట్లను విశ్రాంత వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, దళిత సంఘం నాయకులు ఉమేష్ బృందంతో కలసి పరిశీలించారు. విగ్రహ ఏర్పాట్లకు అవసరమైన నిదుల సేకరణలో భాగంగా డిప్యూటీ డైరెక్టర్ రూ.15వేలు,ఓబుళ రాజు రూ.2వేలు తమ వంతు వితరణగా అందజేసారు. అంభేద్కర్ జయంతి రోజుకల్లా విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసారు.

తక్కువ ధరకు బంగారం ఇస్తామని బురిడి కొట్టించబోయి పట్టుబడిన ఇద్దరు దుండగులు

-పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా

స్వాధీనం చేసుకున్న నగదు, నకిలీ బంగారం

గోరంట్ల, డిసెంబర్ 14 ప్రభాతవార్త : కొంత మందిని మోసగించేందుకు అతి తక్కువ ధరకే నకిలీ బంగారాన్ని అంటగడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి వాటికి దూరంగా వుండాలని పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా పేర్కొన్నారు. గోరంట్ల మండలంలో నకిలీ బంగారం కేసును వేగవంతంగా సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఛేదించడం పట్ల డిఎస్‌పి అభినందించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ ఈ నెల 10వతేదీన నలుగురు వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం శ్రీరామ్‌నగర్, బేధంపేట గ్రామాలకు చెందిన రవి, ప్రవీణ్ అనే ఇద్దరు తక్కువ ధరకు బంగారు అమ్ముతామని నమ్మించి గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్దకు పిలిపించుకుని వారికి దాదాపు మూడు కిలోల నకిలీ బంగారాన్ని అసలైన బంగారమని నమ్మించి మోసం చేసి వారి వద్ద నుండి 15 లక్షలు తీసుకుని పారిపోయారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, సిఐ సుబ్బరాయుడుతో పాటు ప్రత్యేక బృందం ఎస్ఐ బాబు, హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ వెంకటేష్, రాము, ధర్మవరం క్రైం కానిస్టేబుల్ షాకీర్‌లు గాలింపు చర్యలు చేపట్టి ముద్దాయిలైన పోమర్‌చంద్రు అలియాస్ చం

03ATP14_03ATP14.qxd 14-12-2022 PM 11:04 Page 1

క్లాప్‌పై ప్రజల్లో అవగాహన

- అనంతపుంర నగర పాలక సంస్థ కమిషనర్ కె.భాగ్యలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని వివిధ డివిజన్లలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. చెత్తను వేరు చేయడానికి నగర పాలక సంస్థ వారు ఇదివరకే ప్రతి ఇంటికి సరఫరా చేసిన మూడు రకాల డస్ట్ బిన్లు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరు చేసే విధానములను ఉపయోగించే తీరు, హోం కంపోస్టు, యూజర్ చార్జీలపై కమిషనర్ మహిళలకు క్షుణ్ణంగా తెలియజేశారు. అందించిన మూడు రకాల డస్ట్ బిన్లు ద్వారానే చెత్త ఇవ్వాలని సూచిస్తూ, ప్రతి మహిళ, నగర పౌరులు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లే నగర పరిశుభ్రత పట్ల కూడా తమవంతు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నగరంలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు, నిషేధిత ప్లాస్టిక్‌పై షాపులలో ఆకస్మిక తనిఖీ చేసి అపరాధ రుసుము తోపాటు ప్లాస్టిక్ మొత్తంను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. నగరంలోని సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, గుత్తి రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్డుపై చెత్తను తొలగించేలా కమిషనర్ చర్యలు తీసుకున్నారు. అలాగే ఆలమూరు లే ఔట్‌లో ఇళ్ల నిర్మాణ పనులు, పురోగతిపై కాంట్రాక్టర్, ఆమెని టీస్ కార్యదర్శిలతో చర్చించారు. కార్యక్రమంలో నగర పాలక డిప్యూటీ కమిషనర్ సావిత్రి, నగర పాలక కార్యదర్శి సంఘం శ్రీనివాసులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్‌లో మాట్లాడుతున్న కమిషనర్

తప్పుడు ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకుంటే క్రిమినల్ చర్యలు

- ఈనెల 14నుంచి 17వరకు టీచర్ల బదిలీల దరఖాస్తులు స్వీకరణ

- ఆర్జేడీ, ఇన్‌చార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

టీచర్లు తప్పుడు ధ్రువపత్రాలతో బదిలీలకు దరఖాస్తు చేసుకుంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ, అనంతపురం ఇన్‌చార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీలకు సంబంధించి టీచర్లు దరఖాస్తు చేసుకునే విషయంలో ఒకసారి దరఖాస్తు చేసుకున్న తర్వాత మార్పులు చేసుకోవడానికి అవకాశం లేదన్నారు. సబ్మిట్ ఆప్షన్ నమోదు చేయకముందు ఎన్నిసార్లు అయినా మార్పు చేసుకునే అవకాశం ఉంటుం దన్నారు. ఒకసారి సబ్మిట్ చేసిన తర్వాత ఎటువంటి పరిస్థితుల్లో మార్పు చేసుకోవడానికి అవకాశం ఉండదన్నారు. టీచర్లు ఎవరైనా ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్‌లో సమాచారం తప్పుగా నమోదు చేసి ఉంటే దానికి సంబంధించి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లాలోని డీవైఈవోలు, ఎంఈవోలు, హెచ్ఎంలు మీ పరిధిలోని టీచర్లకు స్పష్టంగా తెలియజేయాలని సూచిం చారు. ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రీ అపోర్షన్ ప్రక్రియలో సర్‌ప్లస్‌గా గుర్తి ంచిన టీచర్లు, 5-8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న హెచ్ఎంలు, టీచర్లు, లాంగ్వేజ్ పండిట్లు తప్పనిసరిగా బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్పౌజ్- ప్రిఫరెన్షియల్ కేటగిరిల కింద దరఖాస్తు చేసుకునే టీచర్లు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, ఏదైనా ధ్రువీకరణ పత్రాలు తప్పుగా నమోదు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆర్జేడీ, ఇన్‌చార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- ఎబివిపి ఆధ్వర్యంలో ఎస్కేయూనివర్సిటీ ముఖద్వారం వద్ద నిరసన

ఎస్కేయూ, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ఎబివిపి ఆధ్వర్యంలో యస్కేయూనివర్సిటీ ముఖ ద్వారం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను మరిచారని అన్నారు. పాదయాత్ర సమయంలో అధికారంలోకి వచ్చాక రాష్ట్రం లో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న దాదాపు మూడు లక్షల ఉద్యోగాలను అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేస్తామనిహామీ ఇచ్చి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా హామీని నిలబెట్టుకోవాలని వెంటనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కు నోటిఫికేషన్లు ఇచ్చి నియామ కాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు దివాకర్ నాయక్, వికాస్, రాకేష్, వంశీ, చందు, హరీస్, గుణ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎబివిపి నాయకులు

సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో గొడవ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం ఓ సంఘం నాయకుడు, ఉద్యోగుల మధ్య గొడవ జరి గింది. ఆ నాయకుడు ఓ ఫైల్ విషయంలో ఆరు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, ఇదే విషయంపై సంబంధిత క్లర్క్‌పై దురుసుగా ప్రవర్తించడంతో కార్యాలయం ఉద్యోగులు అంతా విధులు బహి ష్కరించి దురుసుగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జెసిని కలిసి ఫిర్యాదు చేశారు. అదే విధంగా ఉద్యోగులు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కి వెళ్ళి అక్కడ సిఐని కలిసి జరిగిన విషయాన్ని తెలియజేశారు. కానీ ఎలాంటి ఫిర్యాదు ఇవ్వకుండా వెనక్కి వెళ్ళిపోయారు.

జెసికి ఫిర్యాదు చేస్తున్న ఉద్యోగులు

ఎస్ఎఫ్ఐ-17వ అఖిల భారత మహాసభల్లో పాల్గొన్న అనంతపురం జిల్లా ప్రతినిధులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 17వ అఖిల భారత మహా సభలు తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 13 నుంచి 16 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న మహాసభలకు అనంతపురం జిల్లా నుంచి ఐదుగురు ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్య చంద్ర యాదవ్ తెలిపారు. మొదటి రోజు బహిరంగ సభకు , రెండవ రోజు ప్రతినిధుల మహాసభలో అనంతపురం నుంచి వెళ్లి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహా సభ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి పరమేష్, నాయ కులు అమృత వర్షిణి, రిషి, ధనుష్ పాల్గొన్నారు. విద్యా రంగంపై సుదీర్ఘంగా రాత్రి 12 గంటల వరకు చర్చలు జరుగుతున్నాయి అని ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగం కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా ప్రతినిధులు

ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయ, అధ్యాపక, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు డెమో

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, వ్యాయామ ఉపాధ్యా యుల పోస్టులకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడినది. డెమో తేది ఈనెల 17న నిర్వహించు తేదిని వాయిదా వేయబడింది. తదుపరి డెమో తేది 27న ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) అనంతపురం, నవోదయ కాలనిలో నిర్వహించబడునని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి అన్నాదొర ఒక ప్రకటనలోతెలిపారు.

భారత రక్షణ శాఖకు అనంత మెడికల్ కళాశాల విరాళం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

.ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మైరెడ్డి నీరజ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం సెల్ఫ్ ఫైనాన్స్ యూనిట్ సమన్వయంతో, కుల మతాల ఘర్షణల వల్ల కానీ, టెర్రరిస్టులు దాడుల వల్ల కానీ తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన అనాథ బాలబాలికల వసతి భోజన వైద్య, విద్య, సదుపాయాల కొరకై వారిని సంరక్షిస్తున్న భారతదే శరక్షణ శాఖ స్వయం ప్రతిపత్తి సంస్థ నేషనల్ ఫౌం డేషన్ ఫర్ కమ్యునల్ హార్మోనికు వైద్య విద్యార్థులు వారితో సహా, డాక్టర్లు, వైద్య ఉపాధ్యాయులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, హౌసింగ్ సర్జన్లు, స్టాఫ్ నర్సులు, నర్సింగ్ పారామెడికల్ వైద్య విద్యార్థిని విద్యార్థులు అందరికీ కులమత సామరస్యాలపై అవగాహన కల్పించారు. అనాథ బాల బాలికలకు రూ.2,03, 553 కలెక్ట్ చేసి ఎన్ఎఫ్‌సిహెచ్ సంస్థకు ఆర్టిజిఎస్ ద్వారా డబ్బులు పంపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎల్‌సుబ్రహణ్యం, డా.వేముల సరోజ, డాక్టర్ బసిరెడ్డి ప్రవీణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ పునర్జీవ కుమార్, డా.సునీల్‌కుమార్, డాక్టర్ షహజీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, 2022 బ్యాచ్‌వైద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దృశ్యం

మెరుగైన వైద్యం కోసం ముంటిమడుగు కేశవరెడ్డి ఆర్థిక సహాయం

గార్లదిన్నె, డిసెంబర్ 14 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ఉప్పల వెంకటరాముడు భార్యఉప్పర నాగమ్మ ఆరోగ్యం బాగా లేనందున గత కొన్ని రోజులలో ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ శింగనమల నియో జకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నియోజకవర్గ పరిధిలో ఎవరైనా నిరుపే దలు ఆరోగ్య, ఆర్థిక పలు సహాయ సహకారాలకు తనను సంప్రదిస్తే అలాంటి వారికి ఆర్తిక సాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి గోసుల సుబ్బయ్య, మాజీ మండల కన్వీనర్ వెంకటేష్, మదమంచి శ్రీధర్, అనిప్, రాము, సుబ్బయ్య, వీరాంజి నేయు లు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్నటువంటి తెలుగు దేశం పార్టీ నాయకులు

భూముల ఆక్రమణపై జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా యాడికి మండలంలో నివశిస్తున్న వడ్డెర, సంచార జాతులకు చెందిన భూములను పలుకుబడి ఉన్న కొందరు ఆక్రమించడంపై వడ్డెర కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పూర్వం నుంచి యాడికి మండలం నివశిస్తున్న మేము శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవ సందర్భంగా తెడ్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయకట్టు కింద ఉన్న సర్వే నెంబర్ 454-ఎలో 3-14 మూడు ఎకరాల 14 సెంట్లు భూమి అక్రమంగా ఆక్రమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవళ్ల మురళీతోపాటు రాష్ట్ర వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధురాజు, ఆంజినేయులు, రాజు, మధు, నాగరాజు, లోకేష్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

అనంతపురం రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి పంచాయితీ చిన్నకుంటకు చెందిన ఈశ్వరయ్య అనే వ్యక్తి ఆనా రోగ్యంతో మృతి చెందడంతో ఈశ్వరయ్యకు వైఎస్సార్ బీమా వర్తించడంతో తక్షణ సహాయం కింది ఈశ్వరయ్య భార్యకు సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, సచి వాలయ సిబ్బందితో కలిసి రూ.10 వేలు ఆర్థిక సహాయంను అందజేశారు.

ఆర్థిక సహాయంఅందజేస్తున్న సర్పంచ్

ఓటిపిఆర్‌టిలో ప్రాంగణ నియామకాల సందడి

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

.స్థానిక జెఎన్‌టియుఏ అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ ప్రాంగణంలో బుధవారం మెడి అసిస్స్ హెల్త్ ఇన్సూరెన్స్, బెంగుళూరు వారు కళాశాలలో చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న బి.ఫార్మసీ, యం ఫార్మసీ విద్యార్థులకు బృంద చర్చ, ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంగణ నియామకాలను సంస్థ సంచా లకులు ఆచార్య జి.దుర్గా ప్రసాద్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొంది సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సి. గోపీనాథ్, మెడి అసిస్ట్ హెల్త్ ఇన్సురెన్స్ మేనేజర్ డా.అంజన్, ప్రాంగణ నియామకాల కోఆర్డినేటర్లు యం.మహేష్, డా.ఇ.పవన్‌కుమార్, డా.ఎన్‌టి. తిరుమలేష్ నాయక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ నియామకాలలో కళాశాల నుంచి 22 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యా ర్థులను సంస్థ సంచాలకులు ఆచార్య డి.దుర్గాప్రసాద్ అభినందించారు.

ప్రాంగణ నియామకాలలో ఎంపికైన విద్యార్థులు

ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయ అంతర కళాశాల క్రీడా పోటీలు

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం 2022-23 విద్యా సంవత్సరం అంతర్బాగ, అనుబంధ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అంతర కళాశాలల క్రీలు, ఆటలు, సాంస్కృతిక , సాహిత్య విభాగాలలో పోటీలను రెండు దశల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దశను బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించారు. రెండవ దశ పోటీలు ఈనెల 16వ తేది నుంచి 18వ తేది వరకు శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, అనంతపురంలో జరగనున్నట్లు కళాశాల అసోషియేట్ డీన్ డా.బి.రవీంద్రనాథ్‌రెడ్డి, కళాశాలలో జరిగిన పత్రికా సమావేశంలో తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల 2016-17 విద్యా సంవత్సరంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలను శ్రీ బాలాజీ విద్యా సంస్థల కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథరెడ్డి కళాశాలలో జరిగిన పత్రికా సమావేశంలో తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల 2016-17 విద్యా సంవత్సరంలో ఆచార్యఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలను శ్రీ బాలాజీ విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, వ్యవసాయ విద్యను విద్యార్థులకు అందించాలని అత్యల్ప వర్షపాత ప్రాంతమైన అనంతపురం జిల్లా ఆలమూరు గ్రామంలో స్తాపించారు. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి సాధించిన ఈ కళాశాలకు రెండవ దశ విశ్వవిద్యాలయ క్రీడలను నిర్వహించే అవకాశం కల్పించినందుకు బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విభాగంలో టెబుల్ టెన్నిస్, బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్, క్యారంస్, చెస్, షటిల్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్‌పోటీలు నిర్వహించబడతాయి అన్నారు. శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలతోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల-తిరుపతి, వ్యవ సాయ కళాశాల-మహానంది, వ్యవసాయ కళాశాల-బాపట్ల, వ్యవసాయ కళాశాల-రాజ మహే ంద్రవరం, వ్యవసాయ కళా శా ల- నైరా, డాక్టర్ఎన్‌టిఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నా లజీ-బాపట్ల, డాక్టర్ ఎన్‌టి ఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళా శాల-బాపట్ల తదితర 16 కళాశాలలకు చెందిన 436 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొం టున్న ట్లు ఆయన వివరించారు. ప్రాం ంభోత్సవ సభ 16వ తేదిన ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుం దని, ఈ సభకు ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొం టున్నారని, గౌరవ అతిథిగా డీన్ ఆఫ్ అగ్రిక ల్చర్ డా.ఏ.ప్రతాప్ కుమార్‌రెడ్డి, విద్యార్థి వ్యవహా రాల డీన్ డాక్టర్ పి.సాంబ శివరావు సభకు అధ్యక్షత వ్యవహరిస్తారని అన్నారు. ఈసందర్భంగా కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ బి.రవీంద్ర నాథ్‌రెడ్డి ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఓఎస్ఏ డాక్టర్ సురేష్, జాతీయ సేవా పథకం అధికారి డా.హరీష్, పరిపాలన అధికారి ముత్యలప్ప, సహాయ ఆచార్యులు డా.జి.గోవర్ధన్, డా.పెల్టన్ పీటర్, డాక్టర్ నాగేశ్వరి, డా.దీప, కుమారి హేమశ్రీలత పాల్గొన్నారు.

ఆహ్వానపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో..

- సొంత నిధులు వ్యయం చేస్తూ మరమ్మతులు చేయిస్తున్న టిసి వరున్

- కదిలి వచ్చిన జన సైనికులు.. అభినందనలు తెలిపిన అనంత ప్రజలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఒక ఫోన్ కాల్‌తో 24 గంటల వ్యవధిలో రహదారులకు శ్రమదానం ద్వారా మరమ్మత్తులు చేయిస్తామన్న జనసేన జిల్లా అధ్యక్షులు అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ వినూత్న ఆలోచనకు విశేష స్పందన లభిస్తోంది. తన సొంత నిధులను వ్యయం చేస్తూ అనంత నగర ప్రజల రహ దారుల ఇక్కట్లుపరిష్కరిస్తున్నారు. బుధవారం స్థానిక సప్తగిరి సర్కిల్, పాతూ రులోని పవర్ ఆఫీస్ ప్రధాన రహదారులపై ఏర్పడ్డ గుంతకలను జన సైనికులు కంకర పొడి తదితర వాటితో పూడ్చి చదును చేశారు. గుంతలు పడ్డ రహదారులపై ప్రయాణం నరక ప్రాయంగా సాగిస్తున్న వాహన చోదకులకు జనసేన స్వాంతం చేకూర్చడమే టిసి వరుణ్ లక్ష్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం ఏర్ప డి మూడున్నర సంవత్సరాలు పూర్తయిన కనీసం రహదారుల గుంతలు కూ డా పూడ ్చలేక పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ రూప, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జెక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ధనుంజయ్, కిరణ్‌కుమార్, సిద్దు, అవుకు విజయ్‌కుమార్, ముప్పూ రి కృష్ణ, పురుషోత్తంరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్‌బాషా, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, మురళీ, నెట్టిగంటి హరీష్, ఆకుల అశోక్, ఆకులప్రసాద్, ఎం.కృష్ణ, ఎరిస్వామి, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్‌కుమార్ నాయకులు పవనిజం రాజు, చరణ్, శ్రీనివాస్, హిద్దు, వడ్డే వెంకటేష్, మల్లి, నౌషాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తులు చేస్తున్న జన సైనికులు

ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో ఇందేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సారథ్యంలో 35, 36 డివిజన్లలో బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం క్లస్టర్ ఇన్‌చార్జ్ కూచిహరి రాజారావు ఆధ్వర్య ంలో జరిగింది. ప్రభాకర్‌చౌదరి నాయకులతో కలిసి డివిజన్‌లో ఇంటింటికీ వెళుతుంటే మహిళలు విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని, పెన్షన్లు రేషన్ కార్డులు తీసేసినారన్న ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి, ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నారని ప్రభాకర్‌చౌదరితో ఆ డివిజన్ ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్ర మంలో నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్‌సాకే గంపన్న,రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, దేవళ్ల మురళీ,జిల్లా అధికార త్రపినిధి సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, జిల్లా టీఎన్‌టియుసి అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, నగర మహి ళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, మాజీ కార్పోరేటర్ శివబాల రాష్ట్ర నాయకులు స్వప్న, కృష్ణవేణి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి

కార్యకర్తలలో జోష్ నింపిన వైఎస్ఆర్‌సిపి విస్తృత స్థాయి సమావేశాలు

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

క్రమశిక్షణ కలిగిన నాయకత్వం, వ్యూహ ప్రతి వ్యూహాలలో చాణక్య నీతి, శత్రువు వెన్నులో వణుకు పుట్టించే ధైర్యం, ట్రబుల్ షూటర్‌గా పేరు గడించడం, లక్ష్య సాధనలో అర్జునుని మించిన నైపుణ్యం, అందుకే అతని నాయకత్వంలో అనంతపురం జిల్లా పూర్వ వైభవాన్ని సంతరించుకుం టుందన్న కార్యకర్తల ఉత్సాహం అదే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిఅని బెస్ కార్పోరేషన్‌రాష్ట్ర డైరెక్టర్ కెవి.రమణ పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వంలో నాలు గు రోజులు, ఎనిమిది నియోజకవర్గాలలో జరిగిన వైఎస్ఆర్‌సిపి విస్తృత సమావేశాలు పార్టీ క్యాడర్‌లో జోష్ నింపింది. రాబోయే సార్వత్రి కెన్నిక లలో మఖ్యంగా నాలుగు అంశాలపై దృష్టి సారించాలని ఈ సమావేశాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా క్యాడర్‌లోకి తీసుకుపోవడంలో సఫలీకృత మైనారు. అవి.. పార్టీక్యాడర్‌లో ఉన్న నిరాశ, నిస్పృహలను తొలగించాలి. అందుకు అందరినీ పనిలో పెట్టాలి. రైతులలో ఉన్న కొద్దిపాటి అసంతృప్తిని ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురంలో 10ఎకరాల నిబంధనను తొలగించడం వల్ల పంట నష్ట పరిహారం, సబ్సిడి విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి తేవడం. మూడు ప్రాంతాల అభివృద్ధి, పాలన వికేంద్రీక రణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా వెంటనే అసెం బ్లీలో బిల్లును పద్గందీగా ప్రవేవ పెట్టి ఆమోదింప చేయాలి. ఉద్యోగులకు 2013 పిఆర్‌సిని వారి ఆలోచనల మేకు ప్రకటించాలి, వాలెంటీర్లను మనతో పాటు ప్రజలందరూ (వారియర్స్) సైనికులు అంటుం టే, టిడిపి శ్రేణులు మాత్రం వాలెంటీర్లు వైసీపీ వేగ

04ATP14_04ATP14.qxd 14-12-2022 PM 11:04 Page 1

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు ఇసుకకొరత రాకుండా చూడండి

- శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాధాన్యత పనులకు ఇసుక సరఫరాలో ఎలాంటి కొర తా రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ ఎస్సి) సమావేశంను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం నందు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఇతర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాధాన్యత ప్రకారం నాడు-నేడు, హౌసింగ్ ఇళ్ళ నిర్మాణాలు, తదితర ప్రభుత్వ పను లకు ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా శాఖల అధికా రులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల యందు ఇసుకను సిద్ధంగా ఉంచాలని, మున్సిపల్ కమీషనర్లతో జెపి కంపెనీవారు నిత్యం సమన్వయం చేసుకొని ఎలాంటి తప్పులు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. హిందూపురం మండలం తూముకుం ట గ్రామం వద్ద పెన్నా నదిలో 3.590 హెక్టార్లలో ఓపెన్‌స్యాండ్ రీచ్‌కు, మండల కేంద్రమైన పరిగి గ్రామం వద్ద సర్వే నెంబర్ 566లో 2.6 హెక్టార్ల ఓపెన్ స్యాండ్‌రీచ్‌కు, పరిగి మండలంలోని కొడిగెనహళ్ళి గ్రామం వద్ద సర్వే నెంబర్ 02లో 3.9 హెక్టార్లలో ఓపెన్ శ్యాండ్ రీచ్‌లకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం అనుమతులు జారీ చేసింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి కె.వి. ఆర్.కె. ప్రసాద్, మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ పాపారావు, జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్, ఎపిపిసిబి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శంకర్‌ర్రావు, ఐబి డివిజన్ ఇఇ ప్రతాప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ రషీద్‌ఖాన్, జిల్లా గ్రౌండ్ వాటర్‌అధికారి రాజశేఖర్ రెడ్డి, హిందూపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, జెపి కంపెనీ జిల్లా ఇన్‌చార్జ్ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు

వైసీపీలో బడుగు బలహీన వర్గాల నేతలు ఆత్మగౌరవంతో ఉన్నాం..

- గోతికాడ గుంట నక్కలా కాలవ శ్రీనివాసుల వ్యవహారం - సామాన్య కర్తలకు అత్యున్నతపదవి ఇచ్చిన ఘనత వైసీపీదే.. ! - వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 14 ప్రభావార

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాల నేతలు ఆత్మగౌర వంతో ఉన్నారని అయితే గోతికాడ గుంట నక్కలా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వైసిలో ఏం జరుగుతుందా అని కాసుకు కూర్చున్నారని వైసీపీ నేతలు పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మం జుళ, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, రాష్ట్ర ఉర్దు అకాడమి, రజక కార్పోరే షన్, రాష్ట్ర నాటక అకాడమి కార్పోరేషన్ల చైర్మన్ నదీమ్ అహ్మద్, మీసాల రంగన్న, చామలూరు హరిత, మాజీ ఏడిసిసి బ్యాంకు జిల్లా అధ్య క్షులు పామిడి వీరాంజినేయులు, వైసీపీ మహిళా విభాగం అధ్యక్షులు కృష్ణవే ణిలు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా పరటనలో బడుగు బలహీన వర్గాలకు అవమానం జరిగిందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చేసిన విమర్శలను వారు ఈ సందర్భంగా ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లిఓ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో అత్యధిక మంది సామాన్య కార్యకర్తలకు సైతం అత్యున్నత పదవిని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. వైకాపాలో బడుగుబలహీన వర్గాలకు పదవులు ఎక్కువగా దక్కాయని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు వద్ద బిసిలు పాదాల వద్ద ఉంటేనేడు వైసీపీలో అత్యున్నత స్థానంలో ఉన్నారన్నారు. కాలవ శ్రీనివాసులు బిసిలను అడ్డుపెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడు కానీ ఏ ఒక్క బిసిని టిడిపిలో ఎదగ నీయకుండా అణగదొక్కిన చరిత్ర ఉందన్నారు. మీసాల రంగన్న తన ఉద్యోగాన్ని వదులుకుని జడ్పిటిసిగా పోటీ చేస్తే జడ్పి చైర్మన్ వస్తుందన్న అక్కసుతో కాలవ శ్రీనివా సులు మీసాల రంగన్న గెలుపును అడ్డుకున్నది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను టీడీపీ నేతలు మానుకోవాలని సూచించారు. టీడీపీనే తలుకేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసి నా బడుగు బలహీన వర్గాలు జిల్లాలో టీడీపీ నేతలు నమ్మరని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ క్రీస్మస్ వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే అనంత, జెడ్పీ చైర్మన్ గిరిజమ్మ, మేయర్ వసీం, సీనియర్ నాయకుడు ఆత్మరామిరెడ్డి.

ఫ్రీ క్రీస్మస్ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు,పాస్టర్లు.

పాస్టర్లకు క్రీస్మస్‌కానుకలను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత,నాయకులు

పాస్టర్లకు నగదు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం రూరల్,డిసెంబర్14ప్రభాతవార్త:

యేసుప్రభువులోకరక్షకుడుపాప వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టాడం జరిగిందని అదే విధంగా రాష్ట్రంలోని పాస్టర్ల సంక్షేమానికి సిఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి, చైర్మన్ గిరిజమ్మ,మేయర్ వసీం,సీనియర్ నాయకుడు ఆత్మరా మిరెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాచానపల్లి పంచాయితీలో గల యేసు కృపా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యారెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో ఫ్రీ క్రీస్మస్ వేడుకలు నిర్వహించగా పాస్టర్ నవీన్ కుమార్ ప్రార్థనతో ప్రారం బించగా పాస్టర్ లీనా డెబోరో ఆరాధన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా రెవ పాస్టర్ సంపత్ విజయ్ కుమార్ నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, చైర్మన్ గిరిజ మ్మ,మేయర్ వసీం,సీనియర్ నాయకుడు ఆత్మరామిరెడ్డి. ఎర్రిస్వామిరెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ యేసుప్ర భువు లోక రక్షకుడు లోకంలో చేయుపాపములు వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టి మానవులు చేయు పాపములను భరించి మానవజాతికి రక్షణగా ఉండి నిత్య జీవనం కలుగచేయటం జరుగుతుం దన్నారు.ప్రతి సంవత్సరం క్రీస్మస్‌కు రెండు వారాలు ముందుగా ఫ్రీ క్రీస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం బుధవారం జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నెహెమ్యారెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో ఫ్రీ క్రీస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు.ఈ వేడుకల సందర్భంగా 150 మంది పేద కుటుంబాలకు దుస్తులు,అదే విధంగా 300 మంది పాస్ట ర్లకు నిత్యవసర సరుకులతో పాటు దుస్తులు,రూ5వేలు నగదును అందించడం ఆనందంగా ఉంద న్నారు. జిల్లాలోనిపేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూజిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ముందుకుపోతూ సేవకార్యక్ర మాలుచేయడం ఎంతోసంతోషదాయకమన్నారు. అనంతరం వారు అతిథులను సన్మానించి కేక్ కట్ చేసి 150 మంది పేద ప్రజలకు దుస్తులు,300 మంది పాస్టర్లకు క్రీస్మస్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, ఏడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రరెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి మహమ్మద్ రఫి,వై.రామకృష్ణ రెడ్డి,పూజారిరామ్మోహన్,సునీల్ కుమార్,కమల్ భూషణ్, జానీ,అస్కనాథ్, విజయ్ భాస్కర్,బెంజిమెన్,ఈటె స్వామిదాసు,చెల్లా కిషోర్, సంఘం నాయకులుపాస్టర్లుమనష్, మార్క్,ఆనంద్,రూఫస్,శాంతవర్ధన్,జీవప్రకాష్, జీవన్‌బాబు,సయ్యద్ వల్లి,జిల్లాలోని వివిధ మండల నుంచి అధిక సంఖ్యలో పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మీ లక్ష్యం మీ చేతుల్లోనే

- విద్యార్థులకు సూచించిన జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, డిసెంబర్ 14 ప్రభావార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం స్టూడెంట్స్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి రంగ జనార్ధన్, డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యాభ్యాసం ఎంతో విలువైందని ఎప్పటికప్పుడు కొత్త విషయా లపై పరిశోధనలు చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకవోఆలని సూచించారు. విద్యార్థులు ఒంటరిగాకాకుండా గ్రూపులుగా కలిసిచదువు కోవడం వల్ల విజ్ఞా నం పెరగడంతోపాటు సరికొత్త టెక్నాలజీ మీద అవగాహన పెంచుకో వచ్చని సూచించారు. కాలేజీరోజులు అత్యంత సంతోషకరమైన రోజులని రాబోవు రోజుల్లో అత్యున్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 75 సంవత్సరాలు చరిత్ర కలిగిన జెఎన్‌టియు కళాశాలలో చదువుకుంటున్నందుకు ప్రతి విద్యార్థి గర్వప డాలన్నారు. సీని యర్లను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానానికి చేరాలని సూచించారు. ప్రతి విద్యార్థి వారి తల్లి దండ్రుల కష్టాలను గుర్తించి ఉన్న త స్థాయిలో ఉండేందుకు ప్రయత్నించాలని సూచించా రు. ఈ సందర్భంగా వివిధ రకాల క్రీడలలో ప్రతిభ కనబ ర్చిన విద్యార్థులకు విసి రంగ జనార్ధన్, డిఎస్పీ శ్రీనివాసులు చేతులు మీదుగా బహుమతులు అందిం చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ భవాని, డిఇ కేశవరెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గోపిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు ఉషాలి, విష్ణువర్ధన్, శైలాకుమారి, దిలీప్ కుమార్, ఓం ప్రకాష్, అరుణ, శారద, మంజుళతోపాటు విఆర్ఓ రామ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

ప్రజలతో మమేకమైన సుపరిపాలన

-గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

గాండ్లపెంట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మలమీదపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని మలమీదపల్లి, ఉబ్బరవాండ్లపల్లి, దేవరచెరువుపల్లి నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాల లతో, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వార్డులో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరిగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు వచ్చిన కొన్ని సమస్యలు పొజీషన్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత విఆర్ఓతో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పొజీషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను కోరగా ఎక్కడ అవసరమైతే అక్కడ రోడ్లకు ఎస్టిమేట్ సిద్దం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. త్రాగునీ రు సరిపోవడం లేదని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నూతన బోరు వేయించి నీటి సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన డిఎంహెచ్ఓ పెన్షన్ అర్హత కలిగిన అభ్య ర్థికి సంబంధిత అధికారితో మాట్లాడి పెన్షన్‌కు ప్రపోజ్ చేయాలని సూచించారు. నీరు రోడ్లలో నిలువ ఉంటున్నాయని, కల్వర్టు వేయించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత అధికారితో మాట్లాడి కల్వర్టు త్వరలోనే వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను మలమీద పలి సచివాలయం పరిధిలో నిర్వహించడం జరిగి ందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తను ఆనాడు చేపట్టిన పాద యాత్ర లో ప్రజలతో మమేకమై ప్రజల కష్టాలను గుర్తి ంచి వారికి ఏమి అవ సరమో వాటిని తన మేనిఫెస్టోలో పొందుపరి చాం్నారు. కేవలం రెండు పే జీల మేనిఫెస్టోను తీసు కువచ్చి గడచిన మూడు సంవత్సరాల కాల వ్యవధి లోనే 98.55 శాతం హామీల ను ప్రజల చెంతకు చేర్చార న్నారు. నిజమైన లబ్దిదారు నికి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వా రా, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎంపిక చేసి లబ్దిదారుల ఖాతాలో నేరుగా జయ చేసే కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆనాడు తెలుగుదేశం అధికా రంలో ఉన్నప్పుడు జన్మభూమి కమి టీల ద్వారా ఎన్ని అన్యాయాలు చేశారో ఎన్ని అక్రమాలు చేశారో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. అలాంటి పరిస్థితులకు తావు లేకుం డా అర్హతే ప్రామాణికంగా లబ్దిధారుల ఎంపిక జగన్‌మోహన్ ప్రభుత్వంలో చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాతం జగన్‌మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీజెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, జెడ్పికోఆప్షన్ ఫయాజ్ అలీ, వైస్ ఎంపిపి భారతి, ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ కళావతి, చలపతి, మాజీ సర ్పంచ్ గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీ ంద్రనాయక్, సుధాకర, నాగభూ షణ్‌రెడ్డి, ఉత్తన్న, గజ్జల సిద్ధార్థరెడ్డి, ఆంజినేయులు, ఎంపిటిసి మహమ్మద్ ఇబ్బాల్, పోలింగ్ బూత్ మేనేజర్ గజ్జల రవీంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అమానుల్లా, శివారెడ్డి, గంగాధర, జయప్ప, మైనుద్దీన్, సోము, విజయ్‌కు మార్‌రెడ్డి, మండల అధికారులు, సోషల్‌మీడియా సోదరులు, సచి వాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గజమాలతో సత్కరిస్తున్న గ్రామ మహిళలు

పరిశుభ్రతకు పెద్దపీట వేయండి..! ః క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా అధికారులు

యాడికి, డిసెంబరు 14, ప్రభాతవార్తః గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, అందుకోసం పంచాయతీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సహాయ పాలనాధికారి ప్రశాంతకుమార్ పేర్కొన్నారు. క్లాప్(క్లీన్ ఆంధ్రప్రదేశ్)లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిసరాలు పరిశుభ్రత ఎలా ఉన్నాయో పరిశీలించడానికి ఆయనతో పాటు జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావులు మండల పరిధిలోని రాయలచెరువుకు బుధవారం వచ్చారు. ఇక్కడి చెత్త సంపద కేంద్రం, ఉన్నత పాఠశాల, గ్రామాల్లోని పలు వీధులను వారు పరిశీలించారు. స్థానిక మాణిక్య సీతారామస్వామి ఆలయ సమీపంలోనూ, చెత్త సంపద కేంద్రం వద్ద అపరిశుభ్రతను చూసి పంచాయతీ అధికారులపైనా, సిబ్బందిపైనా ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక ఏకరూప దుస్తులు లేకుండా పారిశుద్ధ్య పనులు చేస్తుండ టంపై ఉన్నతాధికారులు అసహనం వ్యక్తం చేశారు.

స్థానిక గుత్తిరోడ్డులోని ఉన్నత పాఠశాల దాటిన తరువాత రోడ్డుకు ఇరువైపులా కోళ్ల వ్యర్థాలను ఇష్టారీతిన పారవేయడం, వాటి నుంచి దుర్గంధం వెదజల్లు తుండటం పట్ల జిల్లా అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పరిశీలనకు వస్తామని, పరిస్థితులు మారకపోతే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరికలు జారీ చేశారు. వారి వెంట ఈఓఆర్డీ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి,ఏపీవో రమేష్, సిబ్బంది శ్రీకాంత్,ప్రణీత్ తదితరులు ఉన్నారు.

గ్రామస్థులను విచారిస్తున్న సహాయక పాలనాధికారి ప్రశాంత్ కుమార్

విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

పంటలను డ్రిప్ ఇరిగేషన్‌ను పరిశీలించిన జెసి

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ఇటుకలపల్లి గ్రామం, అనంతపురం రూరల్ పరిధిలోని బుల్లెపెద్దక్క రైతు వేరుశె నగ పంటను అక్కడ జైన్ ఇరిగేషన్ వారు ఏపిఎం ఐపి రాయితీతో రైతు పొలంలో ఇన్‌స్టా లేషన్ చేసిన డ్రిప్‌ఇరిగే షన్ చూసి అక్కడే ఉన్న అధికారులతో విచారిం చిరైతుతో మాట్లాడి వాటి వాడకం గురించి తెలియజే శారు. అదే విధంగా త్వరితగతిన రైతులకు అందించాలని ఏజెన్సీ వారికి, అధికా రులకు ఆదేశిం చారు. ఎటువంటి జాప్యం లేకుండా వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా సత్వర చర్యలు తీసుకోవాలని మైక్రో ఇరిగేషన్ పిడికి తెలిపారు. ఇప్పటి వరకు అనంతపురం రూరల్ మండలంలో ఇప్పటి వరకు 20 యూనిట్స్ ఇటుకలపల్లి గ్రామంలో 4 యూనిట్స్ శాంక్షన్ చేయడం జరిగి ందని పిడి ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి చందన, స్థానిక సర్పంచు భాస్కర్‌రెడ్డి, జైన్ అవినాష్, రైతులు పాల్గొన్నారు.

డ్రిప్‌ఇరిగేషన్ గురించి అడిగి తెలుసుకుంటున్న జెసి కేతన్‌గార్గ్

ఘనంగా జె.సి ఐహికారెడ్డి పుట్టినరోజు వేడుకలు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మనవరాలు, తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి కుమార్తె జె.సి ఐహికారెడ్డి పుట్టినరోజు వేడుకలను స్థానిక జె.సి నివాసంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలు మనవరాలు జె.సి ఐహికారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఇందులో భాగంగా జె.సి అనుచరులు స్థానిక జె.సి నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా జె.సి అనుచరులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే కాంట్రాక్టర్ మల్లికార్జునరెడ్డి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జె.సి ఐహికారెడ్డితో జె.సి సోదరులు

జె.సి నివాసంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

శుభకార్యానికి హాజరైన ప్రముఖ నేతలు

కొత్తచెరువు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారి నందు ఎస్ఎల్‌వి ఫంక్షన్ హాలు నందు బుక్కపట్నం మండలం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి కుండ్ల కిష్టయ్య కుమార్తె జయలక్ష్మి మరియు గంగాధర్‌ల వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, వైకాపా రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, జల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, గంగాద్రి, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి తదితరులు హాజరయ్యారు. అలాగే తెదేపా నుండి హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మినారాయణ, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పి.సి. గంగన్న, తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినా రాయణ తదిత రులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా బుక్క పట్నం మండల ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, కొత్తచెరువు, బుక్క పట్నం వైకాపా మండల కన్వీనర్లు జగన్మోహన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

వధూవరులను ఆశీర్వదిస్తున్న వైకాపా రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

గుత్తిలో ఘనంగా వినాయకుని విగ్రహప్రతిష్ఠ

- హాజరైన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని బిసికాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీవినాయక దేవస్థానంలో బుధవారం వినాయక విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. గత మూడు రోజులుగా ప్రతిష్ఠ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు గావించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయాన్ని నిర్మించిన స్థానిక కౌన్సిలర్ కప్పలబండ సుచరితారెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి దంపతులతో పాటు విరాళం ఇచ్చిన నాగరాజురాయల్, ఎమ్మెల్యేను కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బిసి కాలనీవాసులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే వైవిఆర్ పూజలు చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ పోలీసుస్టేషన్‌ను పరిశీలించిన సత్యసాయి జిల్లా ఎస్‌పి

ముదిగుబ్బ, డిసెంబర్ 14 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ బుధవారం ముది గుబ్బ పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి అనంతరం పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ముదిగుబ్బ ఎస్ఐ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక తనిఖీలో భాగంగానే ముదిగుబ్బ పోలీసుస్టేషన్‌ను పరిశీలించా రన్నారు. నూతనంగా ఏర్పడిన ముదిగుబ్బ సర్కిల్‌కు కార్యాల యాన్ని ఏర్పాటు చేసేందుకు ఎస్‌పి దృష్టికి తీసుకెళ్లా మన్నారు. ఎస్‌పి రాక సందర్భంగా